RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 319 | నవంబర్ 27, 2025 | వెల : రూ.3-00



**ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు**

4లో..

# వైల్డ్ సేఫ్టీ... విత్ టెక్నాలజీ

- ప్రయోగాత్మకంగా టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్
- వన్యప్రాణి సంరక్షణే ఎజెండా: అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ




**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికీ జిల్లాల వారీగా, విడివిడిగా పులుల కదలికలను గమనిస్తుండగా, తెలంగాణ మాత్రం మొత్తం రాష్ట్రాన్ని కవరుచేసే కేంద్రీకృత కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఇలాంటి సాంకేతిక వ్యవస్థలు ప్రస్తుతం కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో మాత్రమే కొంతవరకు అమల్లో ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నాయి.

**అడవిలో అణువణువుపై నిఘా**


టైగర్ సెల్ విభాగం నిత్యం పులులు, చిరుత పులుల కదలికల పర్యవేక్షించనున్నది. దాంతోపాటు, పులులు... పులుల మధ్య ఘర్షణ ప్రాంతాలు... మనుషులు, పులుల మధ్య సంఘర్షణ ప్రాంతాలను గుర్తించి నిత్యం నిఘా ఉంచుతుంది. ఆ ప్రాంతాన్ని నిత్యం అంచనా వేస్తూ మ్యాపింగ్ చేసి పెట్టనుంది. అడవి ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ట్రాకింగ్ చేయనుంది. యాంటీ-పోచింగ్, రెస్క్యూ బృందాల తక్షణ పాట్రోలింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. ఇవన్నీ సమగ్రంగా ఒకే చోట నిర్వహించే వ్యవస్థ ఈ టెగల్ సెల్ కింద చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేంద్రీకృత వ్యవస్థ భారతదేశంలో చాలా అరుదుగా ఉంది.

**పులుల కదలికల పర్యవేక్షణ**

రాష్ట్రంలోని కవాల్, ఏటూరునాగారం, కిన్నెరసాని, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లోని పులుల కదలికలు సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. వీటితో పాటు మహారాష్ట్ర%-%ఛత్తీస్‌గఢ్%-%ఉత్తర తెలంగాణ అడవులను ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతాలతో కలిపే ఈ మార్గం దేశవ్యాప్తంగా ముఖ్యంగా టైగర్ కారిడార్‌గా గుర్తించి ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచనున్నారు. అయితే, పొరుగు రాష్ట్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోయినా, తెలంగాణ మాత్రం నిరంతర మానిటరింగ్ చైన్‌ను ఏర్పరచి ముందడుగు వేసింది. పులుల సంచారం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ పై ఈ సెల్‌కు ప్రత్యక్ష నియంత్రణ ఉండనుంది. టైగర్లపై రేడియో కాలర్ అమర్చే కార్యక్రమాన్ని కూడా తెలంగాణ ప్రారంభించేందుకు సిద్ధమైందని అటవీ అధికారులు చెబుతున్నారు. కర్ణాటక, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఈ విధానాన్ని ఎక్కువగా వాడుతుండగా, ఎన్టీసీఏ అనుమతి లభించిన వెంటనే తెలంగాణ కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ డేటా మొత్తం టైగర్ సెల్ నుంచే సేకరించి విశ్లేషించబడుతుంది. దాంతోపాటు, జాతీయ టైగర్ లెక్కల్లో తెలంగాణకు అదనపు ప్రయోజనం లభించనుంది.దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీఈ) లో తెలంగాణకు నూతన సెల్ పెద్దగా సహకరించనుంది. కేవలం రిజర్వుల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పులుల కదలిక పెరుగుతున్న వేళ, ఈ సెల్ కీలకంగా మారనుంది. భారతదేశంలో పులుల సంరక్షణకు గట్టి సమన్వయం, సాంకేతిక నిఘా, వేగవంతమైన ఫీల్డ్ స్పందన అవసరమైన ఈ సమయంలో, తెలంగాణ టైగర్ కమాండ్ అండ్ కంట్రోల్ సెల్ జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతగల ముందడుగుగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ సర్కారు ఎజెండా: మినిస్టర్ సురేఖ**

అడవులు, అడవుల్లో వన్య ప్రాణులను సంరక్షించడమే ప్రజా ప్రభుత్వ జెండా... ఎజెండా అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వన్య ప్రాణులు ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం మనం నిత్యం గుర్తుంచుకోవాలన్నారు. పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో మనుషులు, వన్య ప్రాణుల మధ్య తరుచూ జరిగే సంఘరణ్షలు.. దాడులు నేపథ్యంలో మన తెలంగాణలో ఇప్పటికే పలువురు మనుషులు మరణించారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని క్రూర జంతువులు కూడా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలోమనుషుల భద్రత, వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 2019లోనే పలు కీలక సూచనలు చేసిందన్నారు. వాటిని ఆధారంగా తాము ముందుకు వెళు_న్నట్టు వివరించారు.



## డ్రైవింగ్ సమయంలో రీల్స్ వీక్షణకు పోలీసులు కఠిన హెచ్చరిక




3లో..

## నవంబర్ 29 దీక్షా దివస్‌ను పోరాట సంకల్పంగా మార్చుకుందాం

- బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం
- తెలంగాణ ఉద్యమం జ్ఞాపకాలు, కేసీఆర్ నాయకత్వానికి మద్దతు పిలుపు
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు కేటీఆర్ విరుచుకుపాటు



మిగతా 3వ పేజీలో..

## ద్విభాషా రాజ్యాంగ గ్రంథం ఆవిష్కరణ



- తెలుగు - ఇంగ్లీషు రాజ్యాంగ గ్రంథాన్ని విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- భాష, సంస్కృతి పరిరక్షణకు ఇది చారిత్రాత్మక అడుగు అని అభినందన

మిగతా 3వ పేజీలో..

# పార్టీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..!

**- కవిత స్పష్టం**



**వేద న్యూస్, హైదరాబాద్ :**

రాజకీయ పార్టీ ఏర్పాటు పై జరుగుతున్న చర్చల నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఏర్పాటు గురించి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని, అయితే మహిళల నుంచి పార్టీ స్థాపనకు పెరుగుతున్న డిమాండ్‌ను ఖండించలేమని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చే శక్తి ఉన్న సంస్థ ఏదైనా మంచి రాజకీయ ప్రత్యామ్నాయంగా మారవచ్చని అభిప్రాయపడ్డారు. కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ గురించి తాను మాట్లాడబోనని స్పష్టం చేశారు. తాను మాట్లాడితే తమ మాటను వక్రీకరిస్తూ బద్నాం చేసే ప్రయత్నాలు జరుగుతాయని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

మిగతా 3వ పేజీలో..

# ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం నవీన్ యాదవ్



**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ రాజ్యాంగ దినోత్సవం రోజున ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించడం తనకు ప్రత్యేక గౌరవమని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి తన ప్రాధాన్యత అని, ఎన్నికల సమయంలో చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా పనిచేయడం లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దాడులు జరుగడం బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై తాను వేసుకున్న కేసును వెనక్కి తీసుకున్నట్టు చెప్పారు. ఆ కేసు విచారణ దశలో ఉండగానే గోపీనాథ్ మరణించారని, ఆయన ఉన్నా లేకపోయినా జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక తప్పదని పేర్కొన్నారు. ఉప ఎన్నికలో మద్దతు అందించిన ఎంఐఎం పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ విజయం కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచిందని, ఈ నమ్మకాన్ని నిలబెట్టడం తన బాధ్యత అని నవీన్ యాదవ్ అన్నారు.

వేద న్యూస్

గురువారం, నవంబర్ 27, 2025

# ప్రియుడు మోసం చేశాడని ప్రియురాలి ధర్నా

**వేద న్యూస్, కాసిపేట :**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం సోమగూడెం భరత్ కాలనీలో బుధవారం ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా చేపట్టింది. తనను పెళ్లి చేసుకునే వరకు ఇంటి ముందు నుంచి కదలనని ఆందోళన చేపట్టింది. ఆందోళన చేస్తున్న యువతికి మహిళా సంఘాల నాయకురాలు మద్దతుగా నిలిచారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి యువతిని సీఐ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా బాధిత యువతి అనూష మాట్లాడుతూ.. సోమగూడెంకు చెందిన సింగరేణి కార్మికుడు షేక్ సలీం ఇద్దరం 8 ఏళ్లుగా ప్రేమించుకున్నామని, అన్ని రకాలుగా వాడుకొని, నన్ను అందరి మధ్య తప్పుగా చిత్రీకరించి పెళ్లికి నిరాకరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై కేసు కూడా పెట్టగా 45 రోజుల జైలు శిక్ష పడినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. 29న మరో అమ్మాయితో పెళ్లి ఖాయం చేసుకోవడంతో ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. తనకు సలీంతో పెళ్లి చేసి న్యాయం చేసే వరకు ఆందోళన విరమించనని స్పష్టం చేశారు. సదురు యువకుడి కుటుంబ సభ్యులు కూడా గొడవ చేశారు. కావాలనే ఇబ్బంది పెడుతున్నారని, మా కుటుంబాన్ని మొత్తం నాసినం చేశారని, మా కుటుంబం చస్తామని వాగ్వివాదం చేశారు. దింతో యువకుడి కుటుంబ సభ్యులను పోలీసులు మందమర్రి సీఐ కార్యాలయానికి తరలించారు. అనంతరం కాని పేట ఇంచార్జ్ ఎస్ఐ బూర రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు యువతికి నచ్చ చెప్పి యువతిని కూడా మందమర్రి సీఐ కార్యాలయానికి తరలించారు. ఆందోళన చేస్తున్న యువతికి అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని, కామెర అనూష, తదితరులు మద్దతుగా నిలిచారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదు.!



**వేద న్యూస్,శంకరపట్నం :**

మండలంలోని మెట్టిపెల్లి గ్రామానికి చెందిన అనంతదుపుల మహేందర్, తోట సతీష్ అను ఇద్దరు వ్యక్తులు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు అనే విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే జేసీపీతో పాటు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండల ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎవరైన ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణాకు పాల్పడినచో వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగు తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించినారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లలెం దర్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. బుధవారం బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం ఫ్రూట్ యూసుఫ్ ఇంటికి వెళ్లి బాబాన్ బాయ్ కుమారుని ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని, ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే వెంట రుద్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల మధు, పార్టీ నాయకులు దొర్ సాయిలు, శేఖర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నాహక సమావేశం



**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో గుండె బాబు అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, కమలాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 10 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఈ నామినేషన్ కేంద్రాల్లోనే నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని అది కూడా ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు మాత్రమేనని తెలిపారు. వార్డు మెంబర్ గా గానీ, సర్పంచ్ గా గానీ నామినేషన్ వేయాలనుకునే అభ్యర్థి గ్రామపంచాయతీ నుండి నో డ్యూ సర్టిఫికెట్, కుల దృవీకరణ పత్రం తో పాటు ఎన్నికల నిబంధనల ప్రకారం జత చేయవలసిన అన్ని పత్రాలను నామినేషన్ ఫారానికి జత చేసి నామినేషన్ వేసే అభ్యర్థి తోపాటు కేవలం ఇద్దరు మాత్రమే నామినేషన్ కేంద్రానికి వచ్చి నామినేషన్ వేయాల్సి ఉంటుందనీ, మిగిలిన వాళ్లు ఎవరైనా మద్దతుదారులైన తదితర వ్యక్తులు ఎవరైనా నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సన్నాహక సమావేశంలో కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, తహసిల్దార్ సురేష్ బాబు, ఎంఈఓ శ్రీధర్, ఎంపీఓ చేతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబ యువతీ వివాహానికి సాయం

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కందికట్కూర్ గ్రామంలో పెద కుటుంబం కొమిరే. బాలయ్య గౌడ్ - లక్ష్మి పత్రిక స్వాతి వివాహనికి టేక్ మంచాలు పది వేల రూపాయల వస్తువులను బిటిఆర్ (బెంద్రం తిరుపతి రెడ్డి) ఫౌండషన్ ద్వారా సహాయం అందజేశారు. బెంద్రం తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు మాజీ సర్పంచ్లు ముత్యము అమర్,మాజీ ఎంపీటీసీ దొమ్మటి.కిషోర్, నరేందర్ పంతులు, తాళ్లపెల్లి రవి, రాచకొండ. రోశాలు, ముత్యము రాములు, భూమల్ల ప్రశాంత్,గుండెల్లి మల్లేష్ యాదవ్,దొమ్మటి లక్ష్మణ్, రంగు రజిని, ఎగుర్ల మల్లేశం, దొమ్మటి సురేష్,రాగర్ల అనిల్, చెక్కిళ్ళ ఏళ్ళయ్య,అశోక్, జంగిటి మహేస్,పోచయ్య,రాములు తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..!



**వేద న్యూస్,వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి, వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తున్న దంపతులను కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో దంపతులు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనాదరుడికి కాలు విరిగినట్లు తెలుస్తుంది. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మండల పరిషత్ కార్యాలయంలో

# రాజ్యాంగ దినోత్సవం

**వేద న్యూస్, కాసిపేట:**




కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ప్రథమంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నిలదొక్కుకోవడంలో రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రతి పౌరుడు దానిలో పొందుపరచిన హక్కులు, బాధ్యతలను తెలుసుకుని పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యాలయంలోని మొత్తం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందిలో చట్టపంమైన చైతన్యాన్ని పెంపొదిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శేక్, సఫ్దర్ అలీ,సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మి నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధారాలు చూపని నగదు జప్తు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**



స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీస్ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో డబ్బులు, మద్యం రవాణా చేస్తే సీజ్ చేస్తామని ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు. ఒక వ్యక్తి వద్ద 50 వేల నగదుకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు రవాణాపై నిబంధనలు పాటించాలని ప్రజలకు ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు.

# గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

**వేద న్యూస్, శాయంపేట :**



గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా సూర్య నాయక్ తండకు ఎస్టీ మహిళా రిజర్వ్ కావడంతో సర్పంచ్ పదవికి ఇండిపెండెంట్ గా పోటీ చేయునట్లు జర్పుల గీత ప్రకటించారు.గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధాన్యతలు అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన ప్రతీ పనిని సాధించేందుకు కృషి చేస్తాను అని చెప్పారు. నిరంతర ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు.ప్రజల హృదయాలలో నిలవడమే నా లక్ష్యం అంటూ ప్రజల ఆశీర్వాదం కోరారు. గ్రామ ప్రజల అభిమానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని అన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిది :**



ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ సమీపంలో గల గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకలను పొలిటికల్ సైన్స్, ఎన్. ఎస్. ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ శారద పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాజ్యాంగం లోని హక్కులను, విధులను విద్యార్థులకు వివరించారు. రాజ్యంగా రూపకల్పనలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనేదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్పి సూచనలు మేరకు అడిషనల్ యస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు , బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధా న్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి డియస్పి మల్లారెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..!

చూపుతోందని, విడుదల చేసిన నివేదిక తప్పులతడకగా ఉందని ఆమె ఆగ్రహించారు. ఇంత కీలకమైన సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా చూస్తుందో బీజేపీ కూడా ప్రశ్నించకపోవడం ఆశ్చర్యమని వ్యాఖ్యానించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించేందుకు జాగృతి తరఫున ప్రత్యేక వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ గ్రామాల్లో బీసీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రతి గ్రామ పంచాయతీలో బీసీ అభ్యర్థులు గెలవడానికి తమ వంతు కృషి చేస్తామని కవిత తెలిపారు. బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తున్న సంఘాలతో కలిసి ముందుకు సాగేందుకు తమ సిద్ధతను వ్యక్తం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ అధికారం ఉన్నంత కాలం బీసీలకు అన్యాయం తప్పదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గడానికి కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలే కారణమని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌కు నిజాయితీ లేదని ఆమె ఘాటుగా విమర్శించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఇప్పటికైనా మేల్కొని బీసీ హక్కులను కాపాడడానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# డ్రైవింగ్ సమయంలో రీల్స్ వీక్షణకు పోలీసులు కఠిన హెచ్చరిక

- రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మొబైల్ వినియోగం
- డ్రైవింగ్‌లో నిర్లక్ష్యంపై తెలంగాణ పోలీసుల అవగాహన సందేశం
- సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్న విజ్ఞప్తి

**హైదరాబాద్, వేద న్యూస్,:**

డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లో రీల్స్ చూడటం, వీడియోలు స్క్రోల్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలంగాణ పోలీస్ శాఖ హెచ్చరించింది. సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన అవగాహన పోస్టర్‌లో, డ్రైవింగ్‌లో అసలు మొబైల్‌ను తాకరాదని, చిన్న నిర్లక్ష్యమే ప్రాణాపాయానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. రోడ్డుప్రమాదాల్లో పెద్ద శాతం మొబైల్ దృష్టి తిప్పడం వల్లనే జరుగుతున్నాయని పోస్టర్‌లో పేర్కొన్నారు. రీల్స్, వీడియోలు చూసే అలవాటు డ్రైవర్ దృష్టిని పూర్తిగా మరల్చడంతోపాటు, ముందున్న పరిస్థితులను అంచనా వేసే అవకాశాన్ని తగ్గిస్తుందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా హైవేలపై డ్రైవింగ్‌లో ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మీ ప్రాణం, పక్కన ఉన్న వారి భద్రత మీ చేతుల్లోనే ఉందని ప్రజలకు గుర్తుచేస్తూ, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని పోలీసులు సూచించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రీల్స్ చూడటం, వీడియోలు చూడటం చట్టపరంగానూ శిక్షార్హమేనని స్పష్టంచేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అత్యవసరమైతే వాహనం ఆపిన తరువాతే మొబైల్ ఉపయోగించాలన్నారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తే గమనమని, కుటుంబం మీ కోసం ఎదురుచూస్తుందని తెలంగాణ పోలీసులు గుర్తుచేస్తున్నారు.

# నవంబర్ 29 దీక్షా దివస్‌ను పోరాట సంకల్పంగా మార్చుకుందాం

**వరంగల్, వేద న్యూస్,:**

వరంగల్, హన్మకొండ జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 29న జరగనున్న 'దీక్షా దివస్' కార్యక్రమంపై సన్నాహక చర్యలను సమీక్షించి, పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన కేటీఆర్, తెలంగాణ ఉద్యమంలో 29వ తేదీ చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, "తెలంగాణ వచ్చుడో%ౌ% కేసీఆర్ సచ్చుడో" అన్న నినాదంతో ప్రజల మనసుల్లో నిప్పంటించిన ఉద్యమపు రోజులు ఇంతవరకు తన కళ్లముందే తిరుగుతుంటాయని చెప్పారు. ఖమ్మం తరలింపు, కేయూ వద్ద రాస్తారోకో, వరంగల్ సెంట్రల్ జైలు అనుభవాలు, శ్రీకాంతాచారి త్యాగంతో ఉద్యమం మళ్ళీ జ్వాలలు రేపిన దశలను గుర్తు చేశారు. కొత్త తరం పిల్లలకు దీక్షా దివస్ గురించి తెలియజేయడం బాధ్యతగా పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన పోరాట స్ఫూర్తి, తెలంగాణ సాధనలో ఆయన చేసిన త్యాగాలను ప్రజలు మరచిపోరని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన కేటీఆర్, బీసీలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయలేకపోతుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించడమే కాకుండా, కుల గణన పేరిట సంఖ్యలను వక్రీకరించారని అన్నారు. "17 గ్రామాల్లో ఒక్క సీటు మాత్రమే బీసీలకు కేటాయించడం అంటే అవమానమే" అని వ్యాఖ్యానించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను కేసీఆర్ ఆలోచన మేరకు నిర్మించామని, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

కాంగ్రెస్ పాలన ప్రజలకు నిరాశ కలిగిస్తోందని, తిరిగి కేసీఆర్‌ను ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. "చీకటి చూసేనేగాని వెలుగు విలువ తెలుస్తుంది%ౌ% భయపడేది లేదు" అంటూ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాకతీయ కళాతోరణాన్ని రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి వరంగల్ నుంచే పోరాటంతో బదులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమంలో భారీగా పాల్గొనాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులను కోరారు.

# ద్విభాషా రాజ్యాంగ గ్రంథం ఆవిష్కరణ

**హైదరాబాద్, వేద న్యూస్,:**


రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రాముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర న్యాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన తెలుగు%–%ఇంగ్లీషు ద్విభాషా భారత రాజ్యాంగ గ్రంథాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రాజ్యాంగం తెలుగులో అందించడం రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగ పట్ల అవగాహనను మరింత దగ్గర చేస్తుందని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగం తెలుగులో రావడం వల్ల భాషా ప్రాధాన్యం మాత్రమే కాకుండా భావి తరాలు, విద్యార్థులు, పరిశోధకులు, సాహిత్యాభిమానులకు ఎంతో ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు రాజ్యాంగ అధ్యయనం ఎక్కువగా ఇంగ్లీషులోనే సాగిన పరిస్థితుల్లో, ఇప్పుడు ద్విభాషా రూపంలో అందుబాటులో ఉండడంతో సామాన్యులూ సులభంగా రాజ్యాంగాన్ని చదవగలరని ఆయన అన్నారు. చట్టాలు, హక్కులు, ప్రాథమిక విధానాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడటానికి ఈ గ్రంథం ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. తెలుగులోకి రాజ్యాంగ అనువాదం కఠినమైన ప్రక్రియ అని, న్యాయపదజాలం స్పష్టతను కోల్పోకుండా అనువాదం చేయడం పెద్ద సవాలు అయినప్పటికీ, న్యాయశాఖ అధికారులు అద్భుతంగా నిర్వహించారని సీఎం విశేషంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకురావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఒక పెద్ద అడుగుగా ఆయన పేర్కొన్నారు.

గ్రంథావిష్కరణ కార్యక్రమంలో న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ద్విభాషా రాజ్యాంగ ప్రతులు త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రంథాలయాల్లో అందుబాటులోకి రానున్నాయి

# సర్పంచ్ ఎన్నికల్లో రెడ్డి వర్సెస్ బీసీ..!

**వేద న్యూస్, మెట్ పల్లి :**

మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి ఆకుల హన్మాండ్లు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగిందని బీసీ ప్రజలు మేల్కొనవాల్సిందిగా పిలుపు నిస్తున్నా మన్నారు.42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి బీసీలకు కేవలం 17శాతం తో సరిపెట్టుకోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ ప్రజల గమనించాల్సిన విషయమేమిటంటే జనరల్ రిజర్వేషన్లలో బీసీలు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో కలిసి ఐక్యంగా పోరాడి ఆధిపత్యం సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ ఎన్నికలు రెడ్డిలు,రావులతో బీసీలకు మధ్య పోరాటంగా అభివర్ణించారు. గ్రామాలలో యువత మేల్కొని ఎన్నికలలో పాలుపంచుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారని అన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీని సంప్రదించాలని కోరారు.ఫోన్ నెంబర్లు 7013068315




(ఆకుల హన్మాండ్లు ), 7036013194(జోరిగే రజిత ).ఏ సమస్యకైనా సంప్రదించాలంటూ తీన్మార్ మల్లన్న తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమన్న,మైనారిటీ పట్టణ అధ్యక్షులు అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగం పేరిట మోసం..!

- నిందితుడికి 3 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- ప్రకటన విడుదల చేసిన ఎస్ఐ సిరిసిల్ల అశోక్




**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

విదేశీ ఉద్యోగం ఏర్పాటు చేస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకుని మోసపూరిత చర్యలకు పాల్పడిన నిందితుడు ఎర్రవెల్లి భూమయ్యకు సిరిసిల్ల రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఇల్లంతకుంట ఎస్.ఐ. సిరిసిల్ల. అశోక్ తెలిపారు.గాలిపల్లి గ్రామానికి చెందిన బట్టు ఎల్లయ్యను వల్లంపట్ల గ్రామానికి చెందిన నిందితుడు ఎర్రవెల్లి భూమయ్య విదేశీ ఉపాధి కోసం ఇరాక్ పంపిస్తానని నమ్మబలికి రూ. 71,000 తీసుకున్నాడు. తర్వాత ఇరాక్ వీసా ఇవ్వకుండా దుబాయ్ టూరిస్ట్ వీసా ఇప్పించి ఎల్లయ్యను దుబాయ్ కి పంపించాడు. అక్కడికి వెళ్లిన తర్వాత రెండు నెలలకే దుబాయ్ ప్రభుత్వం ఎల్లయ్యను ఇండియాకి వాపస్ పంపించింది. మోసపోయామని గ్రహించిన బాధితుడు ఎల్లయ్య ,నిందితుడునీ డబ్బులు అడగగా, డబ్బులు ఇస్తానని ఒప్పుకొని ప్రామిసరీ నోటు రాసి ఇచ్చాడు. కానీ ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఎల్లయ్య , అతని భార్య లక్ష్మి ఇద్దరు కలిసి ఇల్లంత కుంట పోలీసులను ఆశ్రయించారు.ఈ మేరకు ఇల్లంతకుంట పోలీసులు భూమయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి కోర్టులో చార్జిషిటు దాఖలు చేశారు. కోర్టు కానిస్టేబుల్ తిరుపతి కోర్టులో సాక్ష్యం ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ కేసును వాదించారు ఈ మేరకు నేరం రుజువు కావడంతో నింది తుడికి న్యాయమూర్తి పై శిక్ష విధించారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**వేద న్యూస్,సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు .బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు, ( స్టేజ్- వన్ ) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 8 మండలాలలోని 159 గ్రామ పంచాయ తీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారు లందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటిం చాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి అప్పారావు హాజరయ్యారు.


# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

**వేద న్యూస్,సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా జిల్లాల్లో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమ నిబంధనల మేరకు సూర్యాపేట జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లా ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు.అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచామన్నారు. రహదారుల వెంట హోటల్స్ డాబాల్లో మద్యం అమ్మవద్దన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత గా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. జిల్లాలోకి అక్రమ రవాణా జరగకుండా అక్రమ మద్యం ఇతర వస్తువులు రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నియమావళి నిభందనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నా మన్నారు. రౌండ్ ది క్లాక్ పెట్రోలింగ్ కొనసాగుతుంది, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చూపించారు.డయల్ 100 కు, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 , సోషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712686026 కు సమాచారం అందించాలని కోరారు.




# శానిటేషన్ రూట్ ఆప్టిమైజేషన్ నుపరిశీలించిన కమిషనర్



**వేద న్యూస్, వరంగల్ టౌన్:** బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఐసిసిసి లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ క్షేత్ర స్థాయి లో సందర్శించి శానిటేషన్ రూట్ ఆప్టిమైజేషన్ ను పరిశీలించి చెత్త తరలింపు వాహనాల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని వాహనాలు చెత్త తరలింపు చేస్తున్నాయి? ఎన్ని వాహనాలు మరమత్తులకు వెళ్ళాయి ? వంటి అంశాలను ఆపరేటర్ లను అడిగి తెలుసుకున్నారు. వాహనానికి కేటాయించిన రూట్ మ్యాప్ ల వారిగా చెత్త సేకరణ కొనసాగుతుందా? తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఐసిసిసి ఇంచార్జి తేజస్వి, ఐటి మేనేజర్ రమేష్, డిజిటల్ ఇంజనీర్ నవ్య, ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

గురువారం, నవంబర్ 27, 2025

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల,**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడు తూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని సూచించారు.ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలో ని ఓటరు జాబితా వివరాలను ప్రచురిం చాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు .నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటిం చాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరిం చాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని , అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గ దర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాల న్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశా లు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమా వళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు.ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమ యంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందు గా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్ని కల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరా లకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్ర వాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు టి-పోల్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతగా గ్రామ పంచాయ తీలలో ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేందుకు ఎఫ్.ఎస్.టి, ఎస్. ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎం. సి.ఎం.సి , మీడియా సెల్ ఏర్పాటుకు చర్యలు తీసు కుంటామని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ శర్ఫుద్దిన్ తదిత రులు పాల్గొన్నారు.




# వక్ఫ్ బోర్డు చైర్మన్, డిసిసి అధ్యక్షులకు ఘన సన్మానం



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండి బజార్ జంత గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా హుస్సేనీ మరియు నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడిగా నియమితులైన మహ్మద్ అయుబ్‌లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం నేతలు ఇద్దరు నాయకులు తమ తమ రంగాల్లో చేస్తున్న సేవలను కొనియాడారు. ఉర్దూ జర్నలిస్టుల సమస్యల పరిష్కాం ―నికి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా హుస్సేనీ మాట్లాడుతూ "ఉర్దూ మన భాష మాత్రమే కాదు, మన గౌరవం. మన సంప్ర దాయం, సంస్కృతి, పురాతన గ్రంథాలు అన్నీ ఉర్దూతో ముడిపడి ఉన్నాయి" అని పేర్కొన్నారు. ఉర్దూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి నేను నా వంతు సహకరిస్తారని ఇంకా సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కార్యదర్శి ఎం.ఎ. నయీమ్, కోశాధికారి అమీర్ ఖాన్, సలహాదారులు వహీద్ గుల్షన్, ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యహీయా జబ్రీ, కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ ముబషీర్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ జాఫర్, మహమ్మద్ గఫూర్, అత్తరు హుస్సేన్, మహ్మద్ అమీర్, విలేకరులు మహమ్మద్ బషీర్, ఫిరోజ్ బాబా, రాజేష్, మహమ్మద్ ఇక్బాల్, జావిద్ అన్సారి, ముస్తాక్ తదితరులు హాజరయ్యారు.

# ప్రజల మహోన్నత శక్తి భారత రాజ్యాంగం

– భూక్య తిరుపతి



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం అమలు దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా తిరుపతి, ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోషల్ టీచర్ పద్మ, మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం,అలాగే రాజ్యాంగం ముందు జీవితాలు తర్వాత జీవితాలు ఎలా ఉన్నాయో తెలిపారు. కార్యక్రమంలో శకుంతలా దేవి, గ్రూపు మొదటి స్థానంలో అబ్దుల్ కలాం, గ్రూప్ రెండవ స్థానంలో సివి రామన్, గ్రూప్ మూడవ స్థానంలో రవీంద్రనాథ్ ఠాగూర్, గ్రూప్ నాలుగవ స్థానంలో నిలిచి ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, తారకాదేవి, అరుణశ్రీ,నర్సయ్య,పద్మ, వనజాదేవి పాల్గొన్నారు. విజేత లకు బహుమతులు సోషల్ టీచర్ పద్మ, అందించారు విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగి తే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలో సర్పంచ్ లు, వార్డు సభ్యు లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయ వంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన, అతిక్ర మించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం టోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు,సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

# ఎస్సైని కలిసిన బిజెపి నాయకులు

**వేద న్యూస్, టేక్మాల్ :**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సై హెచ్, అరవింద్ కుమార్ ను బీజేపీ ఎలుపేట్ గ్రామ అధ్యక్షులు పి. లక్ష్మీనారాయణ, ఉపా ధ్యక్షులు పి. సురేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.



# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**వేద న్యూస్, టేక్మాల్:**

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామి నేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.



ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపా రు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకుడు పున్నా కైలాష్

**వేద న్యూస్ , నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన పున్న కైలాష్ నేతను ఎంపిక చేయడం పట్ల వేములపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నాగవెల్లి మధు హర్షవ వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉస్మాని యా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు యువకుడు పున్నా కైలాష్ నేత ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీ బిసి వర్గాల కు సమచిత స్థానం కల్పించిందన్నారు. పున్న కైలాష్ నేత నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంతో పాటు స్థా నిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలలో విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

**వేద న్యూస్,శాయంపేట:**

నిషేధిత గుడుంబా పట్టివేత .శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా కడెం రాజమ్మ నేరే డుపల్లి తన ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నదనే నమ్మదగిన సమా చారం మేరకు గుడుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే పంచుల స మక్షంలో పంచనామా నిర్వహించి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసు కొని అట్టి వ్యక్తిని అదుపులోకి రిమాండ్ కు తరలించారని ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించారు.

# సీఐ రమేష్, కానిస్టేబుల్ రఘు సస్పెండ్..!

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

ఇటీవల మామూనూరు పోలీస్ స్టేషన్ నుండి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయిన స్పెక్టర్ ఓ. రమేష్ తో పాటు, మామూనూర్ కానిస్టేబుల్ జి. రఘును సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన ఇరువురు మామూనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో వీరిపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడం సీపీ వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# స్వామీజీ వేషంలో భారీ మోసం..!



**- నలుగురు అరెస్ట్ 3 లక్షలు స్వాధీనం**
**- నిధి పేరుతో బెదిరించి రూ.4.08 లక్షలు కాజేసిన కేటుగాళ్లు**

**వేద న్యూస్,కోనరావుపేట:**

స్వామీజీ వేషధారణలో అమాయక ప్రజలను నమ్మించి, ఇంట్లో నిధులు ఉన్నాయని, వాటిని బయటకు తీస్తామని చెప్పి బెదిరించి భారీగా డబ్బులు కాజేసిన నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఈ వివరాలను వెల్లడించారు. సుమారు రెండు నెలల క్రితం, సెప్టెంబర్ రెండో వారంలో, పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ అనే వ్యక్తి స్వామీజీ వేషంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గు వేణు ఇంటికి వచ్చాడు. అతనికి పిల్లలు లేరని తెలుసుకున్న నరేష్, ఇంట్లో ఎవరో మంత్రాలు చేశారని, అందుకే పిల్లలు కలగడం లేదని నమ్మించాడు. తాయత్తులు కడతానని చెప్పి తొలి విడతగా రూ. 3,000 తీసుకున్నాడు. వేణు కుటుంబం డబ్బు ఇవ్వడంతో, ఇంకా ఎక్కువ లాగాలని పథకం పన్నిన నరేష్, వారి ఇంట్లో బంగారు నిధి దాగి ఉందని, దానిని బయటకు తీసే శక్తి తన వద్ద ఉందని నమ్మించాడు. తన మిత్రుడైన బాబాను పిలిపించి పూజలు చేస్తానని చెప్పి, వేణు నుంచి ముందుగా రూ. 50,000 తీసుకున్నాడు.ఆ తర్వాత నరేష్‌తో పాటు పెద్దూరుకు చెందిన కడవంచ ప్రసాద్, సిరిసిల్ల చంద్రంపేటకు చెందిన సదుల దేవేందర్ కలిసి రాత్రిపూట వేణు ఇంటికి వచ్చారు. ఇంట్లో పూజలు చేసినట్టు నటించి, నిధి కోసం గుంత తవ్వినట్టుగా చేసి, అందులో ఒక చిన్న విగ్రహం లాంటిది పెట్టి, అది కొద్దిగా కనిపించేలా చేసి వెంటనే మూసివేశారు. ఆపై, "మీ ఇంట్లో నిధికి నాగబంధం ఉన్నది. మనం ఇలానే తవ్వితే మన ప్రాణాలు పోతాయి" అని బెదిరించారు. నాగబంధం తొలగించాలంటే అఘోరాను పిలిపించి క్షుద్ర పూజ చేయాలని, ఇందుకోసం మరో రూ. 3,40,000 ఖర్చు అవుతుందని, లేదంటే నాగబంధం విడుదలయ్యి ఇంట్లో వారందరికీ అరిష్టం జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వేణు కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారు. భయపడిన వేణు ఆ మొత్తాన్ని వారికి చెల్లించడానికి అంగీకరించాడు.నాలుగు రోజులకు డబ్బు ఇచ్చిన తర్వాత, ముగ్గురు నిందితులు చంద్రంపేటకు చెందిన సదుల రాజేశం అనే మరొక వ్యక్తిని అఘోరా వేషంలో తీసుకొని వచ్చారు.పూజ చేసినట్టు నటించి, గుంత తవ్వుతుండగా, వారు వెంట తెచ్చుకున్న కోరలు తీసిన పామును ఆ గుంతలో వేశారు.ఆ పాము సదుల దేవేందర్‌ను కరిచినట్టుగా నమ్మించి, దేవేందర్ రక్తం కక్కుతున్నట్టుగా నటించాడు. అతన్ని అర్జెంట్‌గా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ప్రాణం పోతే మీ ఇంటికే ప్రమాదం, మీపైనే కేసు అవుతుంది అంటూ బెదిరించారు.భయపడిన వేణు వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లమని కోరగా తమ దగ్గర డబ్బులు లేవని చెప్పి, అదనంగా మరో రూ. 15,000 ఇవ్వాలని బెదిరించి వసూలు చేశారు.మొత్తం రూ. 4,08,000 కాజేసి, దేవేందర్‌ను హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్టుగా నటించి అక్కడి నుంచి ఉడాయించారు.ఆ తర్వాత నరేష్ ఎంత ప్రయత్నించినా దొరకకపోవడంతో, మోసపోయానని గ్రహించిన బాధితుడు దుగ్గు వేణు, తేదీ 25.11.2025న కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దర్యాప్తులో భాగంగా, నిజామాబాద్ గ్రామ శివారులోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నిందితులు మేకల నరేష్, కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్ మళ్లీ గ్రామంలో సంచరించడానికి రాగా, ముందస్తు సమాచారం మేరకు ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బంది మరియు సీసీఎస్ టీం వారితో కలిసి ముగ్గురిని అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుండి రూ. 3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు ఛేదించిన ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి స్టేషన్ సిబ్బంది మరియు సీసీఎస్ టీం వారిని సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. "ఎవరైనా వ్యక్తులు స్వామీజీ వేషంలో వచ్చి మీ ఇంట్లో నిధి ఉన్నదని గానీ, లేదా ఇతర బలహీనతలను ఆసరాగా చేసుకుని నమ్మించడానికి ప్రయత్నం చేసినట్లయితే, ప్రజలు ఎవరూ వాటిని విశ్వసించరాదు" అని కోరారు. అలాంటి వారెవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్టు సమాచారం ఉన్నట్లయితే, వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- కనీస వేతనం రూ.26 వేలు అందించాలి**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

మున్సిపల్ కార్మికులకు సంబంధించిన సమస్యలపై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సిరిసిల్ల మున్సిపల్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలు పణంగా పెట్టి పట్టణ ప్రజలకు అనేక సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని , మున్సిపల్ కార్మికులకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా (ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ) ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆన్లైన్ పోర్టల్ లో మున్సిపల్ లో పనిచేస్తున్న ఉద్యోగ , కార్మికులందరి పేర్లను నమోదు చేయాలని అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు సంబంధించి 2009 నుండి 2012 వరకు మరియు ఇతర కార్మికులకు సంబంధించిన పెండింగ్.పి ఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని , కార్మికులందరికీ ఈ.ఎస్.ఐ కార్డులు అందించి వైద్య సదుపాయాలు కల్పించాలని , మున్సిపల్ కార్మికులకు ఒంటి పూట పని విధానం అమలు చేయాలని , కార్మికులందరికీ మున్సిపల్ ద్వారా ఐడెంటిటీ కార్డులు అందించి బీమా సౌకర్యం కల్పించాలని , మున్సిపల్ లో వాటర్ సప్లై , విద్యుత్ సరఫరా , ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి రావలసిన 5 నెలల పి.ఆర్సి బకాయి డబ్బులు వెంటనే అందించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్ , నక్క దేవదాస్ , సందుపట్ల పోచమల్లు , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , టౌన్ అధ్యక్షులు ఏర్పుల బాలయ్య , బాబా కిషన్ , గడ్డం విజయ , ఉమ , మమత , మల్లేశం , నరేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.





# కొటబొమ్మాలి కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు

**టెక్కలి, వేద న్యూస్:**

టెక్కలి నియోజకవర్గంలో ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక పరిరక్షణకు దోహదపడే ముఖ్య నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. కోటబొమ్మాలి కొత్తమ్మ తల్లి వారి ఆలయ అభివృద్ధి కోసం ఎండోమెంట్స్ శాఖ తరపున సీజీఎఫ్ ద్వారా రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల టెక్కలి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆధ్యాత్మికత, సంప్రదాయాల పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటును ప్రతిబింబిస్తోందన్నారు. ఈ నిధులతో ఆలయ ప్రాకారం మండపం నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. ప్రాంతీయ ప్రజల విశ్వాసానికి కొత్త ఊపిరి పోసేలా ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రాంతాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని, భవిష్యత్తులో మరిన్ని కీలక పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి నిర్ణయం ప్రాంతీయ భక్తుల్లో ఆనందం నెలకొల్పగా, ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు.



COE/1524/2025-P SEC-ENDOWMENTS

Office of the Commissioner,
Endowments Department, A.P,
Gollapudi.

Rc.No.P/COE/1524/2025- 249, Dt:22-11-2025

Sub: Endowments Department - C.G.F - Sanction of grant from C.G.F to Sri Kothamma Vari Temple, Kotabommali ( V & M), Srikkulam District - Intimation for deposit of Matching Contribution - Regarding.

Ref: CGF Minutes of the Meeting 12.11.2025.

The C.G.F committee in reference 2nd cited, approved for sanction an amount of Rs.4,00,00,000 /- from the C.G.F for the following work of the Temple subject to deposit of Matching Contribution as per Rules.

| Sl.No | Name of the Work | Estimated Amount (Rs) | M.C Amount (Rs) | C.G.F. Sanction (Rs) |
|---|---|---|---|---|
| | Developmental works & Repairs to Temple | | | |
| 1 | Construction of Prakaram Mandapam | 5,00,00,000 | 1,00,00,000 | 4,00,00,000 |

The Executive Officer / Executive Authority of the subject institution is requested to deposit the Matching Contribution within (1) month and submit certificate from the Bank in support of the deposit of Matching Contribution through the District Endowments Officer so as to issue proceedings. No grant will be sanctioned from CGF if Matching Contribution is not deposited within (1) month from the date of this memo.

The Executive Authority is specifically instructed not to proceed for calling of tenders without depositing the Matching Contribution and obtaining necessary administrative and technical sanction.

# మాక్ అసెంబ్లీలో మెరిసిన విద్యార్థిని స్నేహలతకు అభినందనలు

**అమరావతి,వేద న్యూస్:**

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థిని స్నేహలత ప్రతిభను ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఆమెను మంత్రి అనిత వంగలపూడి అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పార్లమెంటరీ విధానాలను అర్థం చేసుకుని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకు నేందుకు మాక్ అసెంబ్లీలు బలమైన వేదికగా నిలుస్తాయని అనిత పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయం అని ఆమె తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, సమస్యలపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి శిక్షణాత్మక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అనిత చెప్పింది.



# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

**- ఎస్సై అరవింద్ కుమార్**



**వేద న్యూస్, టేక్మాల్:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. బుధవారం టేక్మాల్ లో నూతనంగా ప్రారంభించిన ఫిట్నెస్ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అంటే ఫిట్నెస్ సెంటర్లకు వెళ్లాలని చెప్పారు. ఫిట్నెస్ సెంటర్ లో ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఎక్సర్సైజులు చేయవచ్చు అన్నారు. ఈ ఎక్సర్సైజ్ ల వలన బాడీ స్టిక్ గాను, మనశ్శాంతిగా ఉంటుందన్నారు. డ్రగ్స్ మద్యానికి అలవాటు కాకుండా, జీవితంలో పైకి రావాలంటే జిమ్ సెంటర్లకు వెళ్లాలని సూచించారు. పోలీసు, ఆర్మీ, నేవి, వంటి ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రభుత్వ కొలువుల్లో చేరేందుకు ఈ ఫిట్నెస్ సెంటర్లు బాగా ఉపయోగపడతాయి అన్నారు. యువత తన జీవితాలను చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన, బూర్ల నవీన్ ను ఆయన అభినందించారు. యువతను ఆదర్శవంతంగా తీర్చిదిండడం కోసం, నవీన్ ఈ మార్గాన్ని ఎంచుకోవడం యువత నవీన్ ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

# ఉచిత కంటి శిబిరం

**వేద న్యూస్, రుద్రూర్ :**



లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో అంగడి బజార్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాల దగ్గర ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 124 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి చుక్కల మందులు మరియు నొప్పుల మాత్రలు లయన్స్ జిల్లా ట్రైనింగ్ సెక్రటరీ లయన్ కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్ వారి సహకారంతో ఉచితంగా ఇవ్వడమైనది. ఇందులో 16 మంది రోగులకు మోతి బిందు ఆపరేషన్ నిమిత్తం లైన్స్ కంటి ఆసుపత్రి రాకాసిపేట్ బోధన్ వారికి రెఫర్ చేయడం జరిగింది.ఈయొక్క శిబిరంలో లయన్స్ కంటి ఆసుపత్రి కంటి నిపుణులు అజయ్ గౌడ్ మరియు వారి సిబ్బందితో రోగులను పరీక్షలు నిర్వహించారు ఇంకా ఈయొక్క కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కె.వి మోహన్, జిల్లా ట్రైనింగ్ సెక్రటరీ లయన్ కొయ్యాడా శ్రీనివాస్ గౌడ్, జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్, పహాడ్ క్లబ్ కార్యదర్శి లయన్ గుంటూరు ప్రశాంత్ గౌడ్, సభ్యులు లయన్ పొట్టి సాగర్, క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు, గ్రామ పెద్దలు వంజరి బాలు,పుట్టి రాజేశ్వర్ తదితరులు మరియు రోగులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషిని భవిష్యత్ తరాలకి తెలియజేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి అన్నారు. వరంగల్ జిల్లా 17 వ డివిజన్ ఎఫ్ సీఐ గోదాముల సర్కిల్ కూడలి వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం చిన్న స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశం భారత దేశమును నిలిపిన వ్యక్తి, అని కొనియాడారు. సామాజిక, అణచివేత లని, అంటరానితనాన్ని, అమిచివేత నిర్మూలనకై అంబేద్కర్ చేసిన కృషికి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అంబేద్కర్ యువజన పరస్పర సహకార సంఘం ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సాంబయ్య, కోశాధికారి ఇస్సాంపల్లి కరుణాకర్, హమాలి సంఘం ఆటో యూనియన్ సంఘం రిక్షా కార్మికులు తాపీ మేస్త్రీలు ప్రభాకర్, ప్రణయ్, సుమన్, సునీల్, రాజయ్య, కొమురయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.9 కోట్లు విరాళం
## దాతను అభినందించిన చైర్మన్

**అమరావతి, వేద న్యూస్:**



తిరుమల తిరుపతి దేవస్థానానికి అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు మంతెన రామలింగరాజు భారీ విరాళాన్ని అందించా రు. తన కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరుమీదుగా మొ త్తం రూ.9 కోట్లను టీటీడీకి విరాళంగా ఇచ్చారు. ఈ నిధులను తిరుమలలో యాత్రికుల వసతి సముదాయాల ఆధునీకరణకు వినియోగించనున్నట్లు అధికా రులు తెలిపారు. పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, దాత మంతెన రామలింగరాజును అభినందించారు. టీటీడీ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను ప్రశంసిస్తూ, 2012లో కూడా రూ.16.06 కోట్లు విరాళం అందించారని గుర్తుచేశారు. తిరుమలలో భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ఆయన చేస్తున్న సహకారం విశేషమని పేర్కొన్నారు. విరాళం అందజేసిన సందర్భంగా మంతెన రామలింగరాజు, భక్తుల సేవలో భాగస్వాములమయ్యే అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా టీటీడీ అభివృద్ధి పనులకు తగు సహకారం అందిస్తామని వాగ్దానం చేసినట్లు సమావేశ వర్గాలు వెల్లడించాయి. యాత్రికుల సౌకర్యాల అభివృద్ధికి ఇలాంటి విరాళాలు ఎంతో దోహదపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. టీటీడీ అభివృద్ధి పనులకు మరిన్ని దాతలు ముందుకు రావాలనే ఆకాంక్షను చైర్మన్ వ్యక్తం చేశారు.

వేద న్యూస్

గురువారం, నవంబర్ 27, 2025

# బీసీసీఐ నిర్ణయమే నా ముందున్న దారి..

## - విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గను - గంభీర్

**వేద న్యూస్ డెస్క్:**




దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ పరాజయం తరువాత జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ ఆయన స్పందించారు. తన భవిష్యత్తును నిర్ణయించేది బీసీసీఐ మాత్రమేనని, అయితే తన హయాంలో జట్టు సాధించిన విజయాలను కూడా మరిచిపోకూడదని స్పష్టం చేశారు. గువాహటిలో జరిగిన రెండో టెస్టులో 408 పరుగుల భారీ తేడాతో ఓడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్ పర్యటనలో, అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు సాధించిన ఫలితాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. సిరీస్‌లో ఓటమికి బాధ్యత అందరిదేనని, అయితే మొదటి నింద తన మీదే వస్తుందని చెప్పారు. బ్యాటింగ్‌లో 95 పరుగులకు ఒక వికెట్ ఉన్న దశ నుంచి 122 పరుగులకే ఏడు వికెట్లు పడిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయినా ఒక్క ఆటగాడిపై మాత్రమే నింద వేయడం న్యాయం కాదన్నారు. ఆ సమయంలో ఆ షాట్ ఆడాల్సిందా కాదా అనే చర్చలు అవసరం లేదని, తనవైపు నుంచి ఎవరినీ నిందించే ఉద్దేశం లేదన్నారు. తన నాయకత్వంలో భారత్ ఇప్పటివరకు 18 టెస్టులు ఆడిందని, అందులో 10 మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కొందని గంభీర్ గుర్తు చేశారు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లలో వైట్‌వాష్ అవ్వడం బాధకరమే అయినా, దీని నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. టెస్టు క్రికెట్‌లో గెలవాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా గట్టి మానసిక బలం, సహనం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ నైపుణ్యంతో అయినా సరే, ఎక్కువ మానసిక స్థైర్యం ఉన్న ఆటగాళ్లు జట్టుకు అవసరమని, అలాంటి ఆటగాళ్లతోనే టెస్టుల్లో స్థిరమైన విజయాలు సాధ్యమవుతాయని గంభీర్ పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ జట్టు వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తన లక్ష్యమని వెల్లడించారు.

# టీమిండియా ఆటపై కుంబ్లే ఆందోళన

**వేద న్యూస్ డెస్క్:**



టీమిండియా టెస్టు ప్రదర్శనపై మాజీ కెప్టెన్, దిగ్గజ లెగ్ స్పిన్నర్ అనిల్ కుంబ్లే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. ఇటీవల దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఎదురైన ఘోర పరాభవం, అంతకు ముందు న్యూజిలాండ్ చేతిలో వరుస ఓటములు టీమిండియా లోపాలను మరింత బహిర్గతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నాడు. ఆటగాళ్లలో కనిపిస్తున్న అస్థిరత, తుది జట్టులో జరుగు తున్న తరచు మార్పులు, బ్యాటింగ్ క్రమంలో అనవసర సర్దుబాట్లు వంటి అంశాలు భారత టెస్టు జట్టును దెబ్బతీస్తున్నాయని కుంబ్లే స్పష్టం చేశాడు. గౌహతిలో జరిగిన దక్షిణాఫ్రికాతో టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు 140 పరుగులకే కుప్పకూలడం, 408 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవడం దేశ టెస్టు చరిత్రలోనే అతి భారమైన పరాజయంగా నిలిచింది. స్వదేశంలో ఆడిన చివరి ఏడు టెస్టుల్లో ఐదు మ్యాచ్‌లు కోల్పోయిన భారత జట్టు పరిస్థితి ఇంతకంటే చెడ్డదిగా మారే అవకాశం ఉందని, వెంటనే సమూల మార్పులు చేపట్టాలని కుంబ్లే సూచించాడు. సుదీర్ఘకాలం తర్వాత భారత్‌లో టెస్టు సిరీస్ గెలిచిన దక్షిణాఫ్రికా జట్టు ఈ విజయంతో తమ ఆధిపత్యాన్ని మరింత బలంగా చాటు కుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అతను మాట్లాడుతూ, టెస్టు క్రికెట్ కోసం ప్రత్యేక మనోభావం, సహనం, ధైర్యం అవసరమని, ఒక్క మ్యాచ్‌ను గెలవాలన్న తొందరతో జట్టులో తీసుకునే తడబాటు నిర్ణయాలు ఆటగాళ్ల ప్రదర్శనను ప్రభావితం చేస్తున్నాయని వివరించాడు. గాయాలు, ఫామ్ సమస్యలు సహజమే అయినా, ఇటీవలి పరాజయాలు టీమిండియా ఆలోచనా విధానంలో ఉన్న లోపాలను స్పష్ట ంగా చూపిస్తున్నాయని కుంబ్లే పేర్కొన్నాడు. ఇండి యన్ క్రికెట్‌కు మరలా స్థిరత్వం రావాలంటే సరైన నాయకత్వం, స్పష్టమైన రణతంత్రం, ఆటగాళ్లకు పూర్తిస్థాయి నమ్మకం ఇవ్వడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశాడు.

# ఎల్లమ్మలో కీర్తిసురేశ్ లేరు అని క్లారిటీ

**వేద న్యూస్ డెస్క్:**



బలగం దర్శకుడు వేణు యెల్దండి చేస్తున్న ప్రతిష్టాత్మక చిత్రంగా ఎల్లమ్మపై చలనచిత్ర వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో దేవీ శ్రీ ప్రసాద్ హీరోగా ఎంట్రీ ఇస్తాడన్న ప్రచారం నెలలుగా సాగే వేళ హీరోయిన్‌గా కీర్తిసురేశ్ ఎంపికైనట్టూ వార్తలు విస్తారంగా వినిపించాయి. అయితే తాజాగా ఈ ప్రచారాలన్నింటికీ కీర్తిసురేశ్ స్వయంగా తెరదించారు. రివాల్వర్ రీటా ప్రమోషన్ కార్యక్రమంలో మాట్లాడిన కీర్తిసురేశ్, ఎల్లమ్మలో నటిస్తున్నట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమా గురించి సోషల్ మీడియాలో వస్తున్న పలు కథనాలు తప్పుడు వివరాలేనని ఆమె తెలిపారు. దీతో ఎల్లమ్మలో హీరోయిన్ గా ఎవరు నటిస్తారు? అన్న సందేహం మరింత ముదిరింది. ఈ చిత్రానికి హీరోగా మొదట నానిని సంప్రదించారనే సమాచారం వెలువడగా తరువాత నితిన్, శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ పేర్లు కూడా వినిపించాయి. చివరకు కథ దేవీ శ్రీ ప్రసాద్ దగ్గర నిలిచిందనే వార్తలు హల్ చేయగా , ఇప్పటి వరకు మేకర్స్ నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఎల్లమ్మ లాంటి కథా నేపథ్యంతో సాగే చిత్రానికి హీరోయిన్ ఎంపిక అభిప్రాయం వినిపిస్తుంది. దర్శకుడు వేణు యెల్దండి ఈ అంశంపై ఎప్పుడు స్పష్టత ఇస్తారో చూడాలి. అధికారిక ప్రకటన వెలువడలేదు.ఎల్లమ్మ లాంట సోషల్‌మీడియాలో చక్కర్లు కొడు తున్న ఊహాగానాలపై అధికారికంగా స్పందిస్తేనే చిత్ర రూపురేఖలు స్పష్టంగా బయటికొచ్చే అవకాశం ఉంది

# భారత్ ఘోర పరాజయం..

## - సిరీస్ దక్కించుకున్న సఫారీలు

**వేద న్యూస్ డెస్క్:**




భారత్‌కు స్వదేశీ పిచ్‌లపై అరుదైన అవమానం ఎదురైంది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో 408 పరుగుల భారీ తేడాతో ఓడిపోయిన భారత్.. టెస్టు సిరీస్‌ను 0-2తో చేజార్చుకుంది. గువాహటి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌తో పాటు మొత్తం సిరీస్‌లోనూ సఫారీ జట్టు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి చరిత్ర సృష్టించింది. 2000 తర్వాత మళ్లీ భారత్ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసిన సఫారీ జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో 260 పరుగులకు డిక్లేర్ ఇచ్చి భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్.. ఐదో రోజు మొదటి సెషన్ నుంచే కూలిపోయింది. మొత్తం 63.5 ఓవర్లలోనే 140 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఈ ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజానే ఒక్కడే పోరాడాడు. 54 పరుగులు చేసి కాస్త గౌరవం నిలబెట్టాడు. కానీ మిగతా బ్యాటర్లు క్రీజ్‌లో నిలదొక్కుకోలేకపోయారు. కుల్దీప్ యాదవ్‌తో కలిసి రాత్రి నైట్‌వాచ్‌మన్‌గా నిలిచిన సాయి సుదర్శన్ రెండో రోజు కూడా జాగ్రత్తగా ఆడాడు. 139 బంతులు ఎదుర్కొని కేవలం 14 పరుగులే చేశాడు. అయినా అతని నిరోధక ఆట కూడా ఓటమిని ఆపలేకపోయింది. కెప్టెన్ పంత్ 13 పరుగులకే అవుటయ్యాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 16 పరుగులు మాత్రమే చేయగా.. నితీశ్ కుమార్ రెడ్డి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. టాపార్డర్ నుంచి మిడిలార్డర్ వరకు ఎవరు కూడా బాధ్యత చూపకపోవడంతో భారత బ్యాటింగ్ లైనప్ పూర్తిగా బలహీనంగా కనిపించింది. దక్షిణాఫ్రికా స్పిన్నర్ హార్మర్ భారత పతనంలో కీలక పాత్ర పోషించాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతను ఏకంగా ఆరు వికెట్లు పడగొట్టి భారత బ్యాటింగ్‌ను చిదిమేశాడు. మరోవైపు మిగతా బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి భారత్‌పై ఒత్తిడి పెంచారు. ఈ ఓటమితో భారత్ స్వదేశంలోనే 408 పరుగుల భారీ తేడాతో ఓడటం నిపుణులను నివ్వెరపరుస్తోంది. మునుపెన్నడూ ఇంత పెద్ద తేడాతో ఓడిన సందర్భాలు చాలా అరుదు. ముఖ్యంగా బ్యాటింగ్ లైనప్‌లో స్పష్టమైన లోపాలు బయటపడటం, నమ్మకమైన భాగస్వామ్యాలు లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారింది. సిరీస్ మొత్తం దక్షిణాఫ్రికా స్థిరమైన ప్రదర్శన చేసింది. స్పెషలిస్ట్ బ్యాటర్లు, క్రమబద్ధమైన బౌలింగ్ దాడులతో భారత్‌ను పూర్తిగా ఒత్తిడికి గురిచేశారు. భారత జట్టు మార్పులు, ప్రయోగాలపై కూడా విమర్శలు వస్తున్నాయి. ఈ ఓటమి తర్వాత జట్టు మేనేజ్‌మెంట్‌తో పాటు సెలెక్షన్ కమిటీపై కూడా ప్రశ్నలు ఎదురవుతున్నాయి. సిరీస్ ఓటమి టీమిండియాకు గట్టి షాక్‌గా నిలిచింది. వచ్చే సిరీస్‌లకు ముందు లోపాలను సరిదిద్దుకుని కొత్త ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఉప్పల్, చిన్నస్వామి స్టేడియాలకు దక్కని వేదిక





**వేద న్యూస్ డెస్క్:**

రాబోయే ఇరవై20 ప్రపంచకప్ 2026కు సంబంధించిన షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఈ మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ఈ టోర్నీ వేదికల జాబితాలో హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం, బెంగళూరు చిన్నస్వామి స్టేడియం పేర్లు లేకపోవడం తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. ముందస్తుగా కుదిరిన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ జట్టు ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా జరగనున్నాయి. ఆ జట్టు నాకౌట్ దశకు చేరితే ఆ మ్యాచ్‌లు కూడా శ్రీలంకలోనే నిర్వహించనున్నారు. భారత్‌లో మాత్రం ముంబై, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాలకు మాత్రమే ఐసీసీ వేదికలు కేటాయించింది. ఈ జాబితాలో ఉప్పల్, చిన్నస్వామి స్టేడియాలు లేకపోవడం వెనుక బలమైన కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇటీవల కాలంలో వివాదాలకు కేంద్రంగా మారింది. అవినీతి ఆరోపణలు, అంతర్గత గొడవలు, పరస్పర ఆరోపణలతో హెచ్‌సీఏ ప్రతిష్ఠ దెబ్బతింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో టికెట్ల అంశంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో జరిగిన గొడవ మరింత దుమారం రేపింది. అప్పటి హెచ్‌సీఏ అధ్యక్షుడి వ్యవహార శైలిపై కూడా విమర్శలు వచ్చాయి. ఈ విషయంలో సన్‌రైజర్స్ హెచ్‌సీఏ తీరుపై బీసీసీఐకి ఫిర్యాదు చేయడం జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ పరిణామాలన్నీ ఉప్పల్ స్టేడియం అవకాశం కోల్పోవడానికి ప్రధాన కారణాలుగా మారాయి. మరోవైపు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం విషయంలో భద్రతే ప్రధాన అడ్డంకిగా మారింది. ఐపీఎల్‌లో ఆర్సీబీ ట్రోఫీ గెలిచిన సందర్భంగా నిర్వహించిన విక్టరీ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన నగరాన్ని షేక్ చేసింది. ఆ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అనంతరం ప్రభుత్వం నియమించిన విచారణ కమిషన్ స్టేడియం నిర్మాణంలో లోపాలున్నాయని, భద్రతా ప్రమాణాలు తృప్తికరంగా లేవని నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో అక్కడి పోలీసులు ఇప్పటికీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి వెనుకాడుతున్నారు. భద్రతాపరమైన అనుమానాల కారణంగా చిన్నస్వామికి కూడా వరల్డ్‌కప్ అవకాశం దక్కలేదు. ఈ రెండు వేదికలు సాధారణంగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు కీలక వేదికలుగా గుర్తింపు పొందాయి. ఎన్నో చారిత్రక మ్యాచ్‌లకు సాక్ష్యం వహించిన స్టేడియాలకి ఈసారి దక్కని అవకాశం క్రీడాభిమానుల్లో చర్చకు దారితీస్తోంది. హెచ్‌సీఏ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లు త్వరలో తమ పరిపాలనా లోపాలను సరిదిద్దుకుని, భవిష్యత్తు అంతర్జాతీయ టోర్నీల కోసం తిరిగి ఐసీసీ విశ్వాసాన్ని పొందాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# సమంత మహిళల భద్రత కోసం ముందుకు

**వేద న్యూస్ డెస్క్:**



టాలీవుడ్ నటీమణి సమంత ఇటీవల సినిమాలకు కొంత విరామం ఇచ్చి, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత ప్రశాంతతపై ఎక్కువ దృష్టి పెడుతున్న విషయం తెలిసిందే. అయినా సమాజంలో చోటుచేసుకునే సమస్యలపై స్పందించడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా కఠినంగా తన గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు. ఇదే పరంపరలో, మహిళలపై ఆన్‌లైన్‌లో జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఐక్యరాజ్య సమితితో కలిసి పనిచేయనున్నట్లు ప్రకటించారు. మహిళలపై హింసను నివారించేందుకు యూ.ఎన్. విమెన్ శాఖ చేపట్టిన 'నో ఎక్స్క్యూస్' ప్రచారానికి సమంత రాయబారి అయ్యారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరిగే ఈ పదహారు రోజుల కార్యక్రమం లక్ష్యం ౦ ఆన్‌లైన్‌లో మహిళలపై పెరుగుతున్న దాడులు, దుర్భాషలు, కృత్రిమ చిత్రాలు, వెంబడింపులను పూర్తిగా అరికట్టడం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మహిళలకు భద్రత కల్పించాలని కోరుతూ సమంత ఒక ప్రభావవంతమైన అవగాహన వీడియోను విడుదల చేశారు. చాలా మంది మహిళలు తమ ధైర్యాన్ని, కెరీర్‌ను కోల్పోతున్నారు. ఆన్‌లైన్ వేధింపులను సరదాగా చూడటం ఆపాలి. అప్పుడు మాత్రమే మహిళలకు ఇంటర్నెట్ నిజంగా సురక్షితంగా మారుతుంది" అని స్పష్టం చేశారు. సమంత మాటల వెనుక ఆమె వ్యక్తిగత అనుభవాలే ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో ఆమెపై కొందరు కృత్రిమ వార్తలు, దుష్ట వ్యాఖ్యలు, వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకున్న దాడులు చేసిన సందర్భాలు తెలిసిందే. వాటి ప్రభావం ఆమె మనోస్థితిపైనే కాకుండా ఆరోగ్యంపై కూడా పడింది. అందుకే ఇప్పుడు ఆమె ఈ ప్రచారంలో ముందుండడం ఎంతో కీలకంగా మారింది. మహిళలపై జరుగుతున్న హింసను నిలిపేసేందుకు ప్రముఖులు ముందుకు రావడం అవసరం. అదే దిశగా సమంత విశాలమైన ప్రజాదరణను, తన బాధ్యతాయుత దృక్పథాన్ని ఉపయోగించి సమాజానికి గట్టి సందేశం ఇస్తోంది. ఈ కార్యక్రమంతో ఆమె మళ్ళీ ఒక ప్రతిభావంతమైన నటి మాత్రమే కాకుండా, సమాజం పట్ల కర్తవ్యబోధ కలిగిన పౌరురాలిగా నిలిచారు.

# అఖండ 2 తాండవం ప్రీ రిలీజ్ వేడుకకు తేదీ ఖరారు..

**వేద న్యూస్ డెస్క్:**




నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'అఖండ 2 తాండవం' చుట్టూ ఇప్పటికే భారీ హంగామా నడుస్తోంది. సింహా, లెజెండ్, అఖండ వంటి విజయాలతో ఈ కాంబో అభిమానుల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగోసారి కలిసి రూపొందించిన ఈ సినిమా విడుదల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం ప్రీ రిలీజ్ మహావేడుకకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. నవంబర్ 28న హైదరాబాద్ కూకట్‌పల్లి - ఖైతలాపూర్ గ్రౌండ్స్‌లో ఈ వేడుక నిర్వహించనున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానుంది. బాలకృష్ణ అభిమానులు భారీ సంఖ్యలో ఈ వేడుకకు తరలిరావాలని ఇప్పటికే సోషల్ మీడియాలో పిలుపునిస్తున్నారు. బాలయ్య - బోయపాటి కాంబినేషన్ కావడంతో ఈ వేడుకలో భారీ సర్ప్రైజ్‌లు ఉంటాయని సినీ వర్గాల్లో